


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 ఏప్రిల్ 2024




# పేకాట క్లబ్బులు కావాలా...? ఉద్యోగాలు కావాలా?




★ వైసీపీ సర్కార్ 4,709 పాఠశాలలు మూసేసింది
★ 3 లక్షల 88 వేల మంది విద్యార్థులు స్కూళ్లు మానేశారు
★ తండ్రి లేని బిడ్డనంటూ రాష్ట్రాన్ని దోచేస్తున్నాడు
★ జగన్ డ్రామాలకు ఈసారి జనం మోసపోతే రాష్ట్రం అధోగతి పాలు
★ 30 వేల మంది మహిళలు అదృశ్యమైనా, 62 వేల మంది విద్యార్థులు మరణించినా జగన్ కు చీమ కుట్టినట్లు లేదు
★ పిల్లల పుస్తకాల దగ్గర నుంచి ప్రజల ఆస్తుల వరకు జగన్ బొమ్మలే
★ చదువు చెప్పే గురువులకు మద్యం దుకాణాల డ్యూటీలు వేసిన వ్యక్తి జగన్
★ పోలీసులకు మా నాన్నకు ఇచ్చే గౌరవం ఇస్తాను
★ ఎస్సీ, బీసీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా వినియోగిస్తాం
★ ఇంట్లో ఎంతమంది స్కూలుకు వెళ్ళే పిల్లలుంటే అంతమందికీ ఏటా రూ.15 వేలు
★ ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో వారాహి విజయభేరి బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసింది. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే మన ఆస్తులను మనమే తగలబెట్టుకున్నట్లు. కోనసీమ రైతాంగం క్రాప్ హాలీడే ప్రకటించినట్లు... వైసీపీకి ప్రజలు పొలిటికల్ హా లీడే ప్రకటించడం రాష్ట్రానికి చాలా అవసరమ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. తండ్రి లేని బిడ్డను, మీ ఇంట్లో వాడినమ్మా అంటే నమ్మి ఒక్కసారి ఓటు వేసినందుకు, మన పొలాలు లాక్కుంటున్నాడు... మద్యం ఏరులై పారిస్తున్నాడు... ఇసుకను దోచుకుంటున్నాడని అన్నారు. జగన్ సింపతి డ్రామాలకు మరోసారి జనం మోసపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని చెప్పారు. సోమవారం సాయంత్రం వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభ ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "ఎన్ని గొప్ప చట్టాలు తీసుకొచ్చినా పాలించే వాడి బుద్ధి వక్రంగా ఉంటే సమాజానికి మేలు జరగదు. జగన్ బుద్ధి వక్రంగా ఉంది. కనుకే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దూరం చేశాడు. మెగా డీఎస్సీ పేరిట యువతను మోసం చేశాడు. సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఉద్యోగులను మోసం చేశాడు. విద్యార్థులకు ఫీజురీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా వేధిస్తున్నాడు.



*** సొంత ఊరికి దారి వేయించుకోలేని వ్యక్తి ఎమ్మెల్యే**

13 రోజుల్లో మనకి ఎన్నికలు ఉన్నాయి. 2014 నుంచి దశాబ్ద కాలంగా రాజకీయాల్లో యుద్ధం చేస్తున్నాం. జన సైనికులు వీర మహిళల మద్దతుతో పొత్తును ముందుకు తీసుకువెళ్లాగలిగాము. ఉంగుటూరులో ఎమ్మెల్యే వాసుబాబు మళ్లీ కావాలా? సొంత ఊరికి, తన ఇంటికీ దారి వేయించుకోలేని వ్యక్తి ఆయన. సొంత ఇంటికి దారి వేయించుకోలేని వ్యక్తి మన దారులేం ఏర్పరుస్తాడు. ఎమ్మెల్యేకి సరదాగా పేకాట క్లబ్బులు నడపాలని ఉంటుంది. ఆయన బాగా పేకాట క్లబ్బులు నడిపినందుకు రూ. 30 లక్షల విలువ చేసే కారు కూడా బహుమతిగా ఇచ్చారంట. మరి ప్రజలకు ఏం కావాలి. కావాల్సింది పేకాట క్లబ్బులా? డీఎస్సీ నోటిఫికేషనా? ఉపాధి అవకాశాలు కావాలా? అసలు ఈ ప్రభుత్వమే పేకాట ప్రభుత్వం.

*** వేలాది మంది విద్యార్థులు చనిపోతే కారణం చెప్పరా?**

ఎన్నికల ముందు జగన్ రోడ్ల మీద తిరిగి.. ''నేనున్నాను. ఒక్క ఛాన్స్'' అంటే నమ్మి ఓటు వేశారు. రాజ్యాంగం మీద అవగాహన ఉన్న వ్యక్తులను ఎన్నుకోవాలి. ఎన్నుకోకపోతే పోయేది మీ భవిష్యత్తే. రోడ్లు వేయకపోతే పోయేది మన భవిష్యత్తే. ఈ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో నాడు నేడు పేరిట ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేశామని చెబుతోంది. స్కూళ్లు ఏమో గాని పేకాట క్లబ్బులు, మద్యం, ఇసుక దోపిడీ మాత్రం బాగా జరిగింది. జగన్ నాయకత్వంలో ఎయిడెడ్ స్కూళ్లు మూసివేసింది. రాష్ట్రవ్యాప్తంగా 4,709 పాఠశాలల్ని మూసేసింది. 3 లక్షల 88 వేల మంది విద్యార్థులు స్కూళ్లు మానేశారు. ఐదేళ్ల నుంచి 18 సంవత్సరాల మధ్య వయసున్న విద్యార్థులు 62 వేల మంది చనిపోయారు. ఈ విషయం ఏదీ బయటకి రాదు. ముఖ్యమంత్రి జగన్ ప్రెస్ మీట్ పెట్టడు. కారణం ఏంటీ అనేది హెల్త్ సర్వే కూడా చేయించింది లేదు. చివరకు పిల్లలకు ఇచ్చే చిక్కీల కవర్ల మీద కూడా రూ. 67 కోట్లు దోచేసిన వ్యక్తి జగన్. స్కూలు పిల్లలకు ఇచ్చే నోట్ బుక్స్ మీద భగత్ సింగ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ వంటి వారి ఫొటోలు వేస్తే స్ఫూర్తిని రగిలిస్తాయి. అలాంటిది జగన్ ఫోటో వేసుకున్నాడు.

*** పోలీస్ శాఖను నియంత్రించే సీఎం ఐదేళ్లుగా బెయిల్ మీదున్నాడు**

ఈ ముఖ్యమంత్రి ఐదు సంవత్సరాల నుంచి బెయిల్ మీదున్న వ్యక్తి. 39 కేసులున్న వ్యక్తి. పాస్ పోర్టు కావాలంటే పోలీస్ వెరిఫికేషన్ అవసరం. ఆ పోలీసుల్ని నియంత్రించే వ్యక్తి ఐదేళ్లుగా బెయిల్ మీదున్నారు. అవినీతిని నిలువరించే ఏసీబీ మీద ఆధిపత్యం చెలాయించే ముఖ్యమంత్రి మీద ఈడీ కేసులు ఉన్నాయి. ఐదేళ్లుగా బెయిల్ మీద ఉన్నాడు. ఓటు వేసే ముందు ముఖ్యమంత్రి మనవాడా తనవాడా అని కాదు.. మంచివాడా కాదా అన్నదే ఆలోచించాలి. ప్రజలకు ఒకటే చెబుతున్నా క్రిమినల్స్ ని భుజాన పెట్టుకుంటే జీవితాలు నాశనం అయిపోతాయి.

*** ఉంగుటూరు ఎమ్మెల్యే పేకాట క్లబ్బుల్లో బిజీ బిజీ**

ఉంగుటూరులో ఆక్వా రైతాంగం ఉంది. దేశం మొత్తం మీద 35 శాతం ఆక్వా ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతాయి. ఆక్వా వల్ల తాగునీటి ఇబ్బంది ఉంది. గ్రామాల్లో తాగునీరు లేదు. ఇక్కడేమో ఎమ్మెల్యే పేకాట క్లబ్బుల్లో బిజీగా ఉన్నారు. అందుకే ఉంగుటూరులో మన కోసం పని చేసే వ్యక్తి కావాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ ధర్మరాజు గారిని నిలబెట్టాం. ఎంపీ అభ్యర్థిగా శ్రీ పుట్టా మహేష్ యాదవ్ గారిని పెట్టాం. వారిని గెలిపించండి.

**★ ఉపాధ్యాయులను గౌరవించని జగన్**

మనమంతా గురువులకు దణ్ణం పెడతాం. జగన్ మాత్రం గురువులతో బాత్ రూములు కడిగించాడు. పాఠాలు చెప్పాల్సిన గురువుల్ని మద్యం షాపుల్లో క్యూలు సరిచేయమన్నాడు. ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలు మాత్రం ఇవ్వడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీపీఎస్ వ్యవహారంలో బలమైన పరిష్కారం చూపిస్తాం. గణపవరంలో వైసీపీ నాయకులు– జన సైనికుల్ని, టీడీపీ కార్యకర్తల్ని ఓటు వేస్తే మీ అంతు చూస్తాం, వేళ్లు నరికేస్తాం అని బెదిరిస్తున్నారని తెలిసింది. జగన్ ఆధ్వర్యంలో నడిచే వైసీపీ గూండాలకు, ఉంగుటూరు వైసీపీ గూండాలకు, రాష్ట్రం మొత్తం ఉన్న వైసీపీ గూండాలకు మేమిచ్చే బదులు ఒక్కటే.. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు మేము బెదరం. మా వీర మహిళలు చెంగు మడత పెడితే మామూలుగా ఉండదు. ఓటు వేసే విషయంలో బెదిరింపులకు దిగితే తాట తీసి ఉంగుటూరు రోడ్ల మీద మోకాళ్లతో నడిపిస్తాం. మనకు మట్టి, కంకర లారీ రూ. 8 వేలకు అమ్ముకునే నాయకుడు కాదు. ధర్మరాజు లాంటి దమ్మున్న నాయకుడు కావాలి. మనకి రక్షిత మంచినీరు తెచ్చే నాయకుడు కావాలి. భూమి పిచ్చి పట్టిన ఈ వైసీపీ నాయకులు ఎవరైనా భూమిలోకి దిగిపోవాల్సిందేనన్న విషయం గుర్తుంచుకోవాలి. చేపల చెరువులు ఎక్కువగా ఉన్న కొల్లేరు ప్రాంతవాసులు కాంటూరు సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. వైఎస్ హయాంలో కాంటూరు పెంపులో చెరువు గట్లు కూల్చేసినప్పుడు జిరాయితీ భూముల్లో ఉన్న చెరువుల్ని ధ్వంసం చేశారు. వారికి పరిహారం ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. కొల్లేటి కాలుష్యం పెరిగి మత్స్య సంపద దెబ్బతింటోంది. ఏటా ఇక్కడికి వలస వచ్చే సైబీరియన్ పక్షులు రావడం మానేశాయి. కూటమి ప్రభుత్వంలో నీటి కాలుష్యాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. నీటిని శుద్ధి చేసిన తర్వాతే కొల్లేరులోకి వదిలేలా ప్రణాళికలు రూపొందిస్తాం. నారాయణపురం, గుండుగొలను గ్రామాల్లో వంతెనలు పునర్నిర్మిస్తాం. ఊరూరా మద్యం దొరుకుతోంది.. కానీ ప్రజలకు గుక్కెడు నీరు దొరకదు. ఉంగుటూరు నియోజకవర్గం పరిధిలోని 81 గ్రామాల్లో 64 గ్రామాలకు తాగునీటి ఇబ్బంది ఉంది. అధికారంలోకి రాగానే శాశ్వత రక్షిత మంచినీరు అన్ని గ్రామాలకు అందిస్తాం.

*** ఆక్వా రంగాన్ని అగాధంలోకి తోసేశారు**

ఈ ప్రభుత్వం ఆక్వా రైతాంగానికి చేయూత ఇవ్వాల్సింది పోయి అగాధంలోకి తోసేసింది. కరెంటు ఛార్జీలు పెంచారు. సీడు, ఫీడు ధరలు పెంచేశాడు. గత ప్రభుత్వ హయాంలో యూనిట్ కరెంటు రూపాయిన్నరకి ఇస్తే, ఈ ప్రభుత్వం 5 రూపాయిలకు యూనిట్ ధరను పెంచింది. గతంలో రూ. 1600 ఉన్న ఫీడు బస్తా రూ. 2750కి పెంచేశారు. బస్తాకి రూ. 1150 పెంచిన వైసీపీ కావాలా? విద్యుత్ సబ్సిడీ ఇచ్చే కూటమి కావాలా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రానికి రావాల్సిన విదేశీ మారక ద్రవ్యం తగ్గిపోతుంది.


కొనసాగింపు 2వ పేజీలో...






ఆక్వా రైతు సరకు మీద కూడా కేజీకి రూ. 50 నష్టపోతున్నాడు. ఆక్వా రైతుల టాక్సుల సొమ్ముతో సారా వ్యాపారం చేసుకుంటున్నాడు ఈ ముఖ్యమంత్రి. పోలవరం పూర్తయితే తాగు, సాగునీరు సమస్యలు తీరుతాయి. చివరకు ఏలూరు కాలువ పూడిక తీసే పరిస్థితి కూడా లేదు. క్రాప్ ఇన్సూరెన్స్ కట్టకుండా ఈ ప్రభుత్వం రైతుల్ని ముంచింది. ఫసల్ బీమా యోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కట్టాల్సిన ప్రీమియం కట్టకుండా తప్పించుకుంది. రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వల్ల పంట నష్టం వాటిల్లిన రైతుల్లో పది శాతం మందికి కూడా పరిహారం అందలేదు. ఉంగుటూరులో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు కూడా ఏపీలోనే జరుగుతున్నాయి. పల్నాడు జిల్లాకు చెందిన శ్రీ ఆనంద్ బాబు నలుగురు పిల్లలతో సహా చనిపోతే, కాకినాడలో భవన నిర్మాణ కూలి శ్రీ సత్తిబాబు, చిత్తూరు గొంటిపల్లిచెరువు వద్ద శ్రీ కరుణాకర్ రెడ్డి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. నెల్లూరు జిల్లా మునుగోలులో బీజేపీ నాయకులు శ్రీనివాసరెడ్డి ప్రాణలు కోల్పోయారు. ఇలా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. కనీసం గుంతలు కూడా ప్రభుత్వం పూడ్చలేదు.

★ మీ తాతలా గనులు కొట్టేయడం మాకు చేతకాదు

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించబోతుందని వైసీపీ అధినేతకు అర్థమైపోయింది. అందుకే ఏం మాట్లాడాలో తెలియక నాన్ లోకల్ అంటూ కామెంట్ చేస్తున్నాడు. జగన్ తెలుసుకోవాల్సింది... నేను బాపట్లలో పుట్టాను. తిరుపతిలో నాకు నామకరణం చేశారు. ఒంగోలు, నెల్లూరు ప్రాంతాల్లో పెరిగాను. మొగల్తూరులో మాకు సొంత ఇళ్లు, పొలాలు ఉండేవి. నేను చిన్న ప్రభుత్వ ఉద్యోగి కొడుకుని. జగన్ లా మానాన్న ముఖ్యమంత్రి కాదు. వాళ్ల తాతలా గనుల యజమాని దగ్గరకు కూలికి వెళ్లి ఆ గనులు లాక్కోలేదు. కడపలో బైరెటీస్ గనులను బలిజ కులానికి చెందిన వెంకటనర్సయ్య గారు మైనింగ్ చేసేవారు. ఆయన దగ్గర కూలికి వెళ్లి ఆ గనులను జగన్ తాత లాక్కున్నాడు. మేము అలా చేయలేదు. కష్టపడి పనిచేసి, వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాం.

* చెల్లి కట్టుకున్న చీర మీద ఏ అన్నయినా మాట్లాడతాడా..?

తోడబుట్టిన చెల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తి జగన్. మన ఆడబిడ్డలకు గౌరవం ఏమి ఇస్తాడు..? చెల్లి కట్టుకున్న చీర మీద, ఆమె సంసారం మీద ఏ అన్న అయినా బహిరంగంగా మాట్లాడతాడా..? ఈ పెద్ద మనిషి మాట్లాడతాడు. రాష్ట్రంలో 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైతే స్పందించని వ్యక్తి జగన్. ఆడబిడ్డలు అత్యాచారానికి గురైతే... ఒకటి రెండు జరుగుతాయి ఆమాత్రం దానికే ఏమైపోతుందని వైసీపీ మంత్రులు మాట్లాడతారు. ఇలాంటి వారికి ఇంకోసారి అధికారం ఇస్తే మన ఆడబిడ్డల మాన, ప్రాణాలకు సంరక్షణ ఉండదు. పూర్వం దున్నేవాడిదే భూమి అనేవారు. ఇప్పుడు దున్నని భూమి, వాడని స్థలాలు అంతా జగన్ కు వెళ్లిపోతాయి. అత్యంత ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను జగన్ తీసుకొచ్చాడు. మన ఆస్తులు తాలుకు ఒరిజినల్ దస్తావేజులు మన దగ్గర ఉండవు. మన దగ్గర కేవలం జిరాక్స్ లు మాత్రమే ఉంటాయి. రేపు మన ఆడబిడ్డలకు పసుపు, కుంకుమ కింద అల్లుడికి ఇవ్వాలంటే కుదరదు. తాకట్టు పెట్టుకోవాలన్నా కుదరదు. భారతదేశపు పాస్ పోర్ట్ మీద ప్రధాని నరేంద్ర మోడీ బొమ్మ ఉండదు. మన దేశ రాజముద్ర ఉంటుంది. అలాగే మన పట్టదారు పాస్ పుస్తకాలపై మన రాష్ట్ర రాజముద్ర ఉండాలి కానీ... జగన్ బొమ్మ ఎందుకు..? కూటమి ప్రభుత్వం రాగానే మన పాస్ పుస్తకాలపై రాష్ట్ర రాజముద్రను వేయిస్తాం. జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి. వైసీపీకి ఓటు వేస్తే మాత్రం మన ఆస్తులను మనమే పెట్రోల్ పోసి తగలబెట్టినట్లే.

* సేవా నాయకత్వం తీసుకొస్తాం

కూటమి ప్రభుత్వం తరపున మాట ఇస్తున్నాం. మీకు సేవా నాయకత్వం తీసుకొస్తాం. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రకటిస్తాం. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం. యువతకు స్కిల్ నేర్పించి వారి కాళ్ల మీద వాళ్లు బతికేలా తీర్చిదిద్దుతాం. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మారుస్తాం. చేతి వృత్తులు, కుల వృత్తులకు పెద్దపీట వేస్తాం. 50 ఏళ్లు దాటిన ప్రతి బీసీకి ఒకటో తేదీనే ఇంటి దగ్గర రూ. 4 వేలు ఫించన్ అందిస్తాం. స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 చొప్పున ఎంతమంది స్కూలుకు వెళితే అంతమందికి అందిస్తాం. ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకి నెలకు రూ. 1500 ఇస్తాం. ఆటో డ్రైవర్ల జీవనభృతికి ఇబ్బంది లేకుండా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాం. పేదలకు కడుపునింపడానికి అన్నా క్యాంటీన్లతోపాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లను వైసీపీ 24కు తగ్గించింది. దీంతో చాలా మంది బీసీలు రాజకీయ ప్రాధాన్యం కోల్పోయారు. కూటమి అధికారంలోకి రాగానే బీసీల రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచుతాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నిధులను వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తాం. పోలీస్ శాఖకు గౌరవం ఇవ్వడం అంటే మా నాన్నకు గౌరవం ఇచ్చినట్లే అని భావిస్తాను. వాళ్లకు రావాల్సిన టీఏ, డీఏలను అందిస్తాం. రూ. 750 కోట్లు బకాయిలు ఉన్నాయి. అధికారంలోకి రాగానే మేమే ఇస్తాం. పోలీసులకు వారంతపు సెలవు పద్ధతి తీసుకొస్తాం. రాష్ట్రంలో జగన్... ఇక్కడ వాసు బాబు ఓడిపోవడం ఖాయం. ధర్మరాజు గారు ఉంగుటూరు ఎమ్మెల్యే అవ్వగానే వాసు గారి ఇంటికి రోడ్డు వేసే బాధ్యత మేమే తీసుకుంటాం. ఏలూరు లోక్ సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఉంగుటూరు శాసనసభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీ పత్సమట్ల ధర్మరాజు పోటీ చేస్తున్నారు. వారిని భారీ మెజార్టీతో గెలిపించాల"ని కోరారు.

## సార్వత్రిక ఎన్నికల నియమావళిని మార్చేసిన పిఠాపురం అధికారులు




* స్క్రూటినీ పూర్తయ్యాక నామినేషన్ పత్రాల్లో అనుమానాస్పద పత్రాలు జత చేసే ప్రయత్నం
* గాజు గ్లాసు గుర్తుతో పోలిన పెన్ స్టాండ్ గుర్తు కేటాయించేందుకు సిద్ధం

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ అధికారులు సార్వత్రిక ఎన్నికల నియమావళిని మార్చేసే ప్రయత్నం చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ముగిసి స్క్రూటినీ కూడా పూర్తయ్యాక మళ్ళీ నామినేషన్ పత్రాలు తెరచి సదరు నామినేషన్ పత్రాల్లో అనుమానాస్పద పత్రాలు జత చేసే ప్రయత్నం పిఠాపురం నియోజకవర్గంలో జరిగింది. "తెలుగు జాతీయ పార్టీ తరపున పెద్దంశెట్టి వెంకటేశ్వరరావు అనే అభ్యర్థి పిఠాపురంలో పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు.. నామినేషన్ దాఖలు చేసే సందర్భంలోనే బ్యాట్ గుర్తుతో పాటుగా మరొక రెండు గుర్తులు తమకు కేటాయించాల్సిందిగా ఎన్నికల కమిషన్ అధికారులను అభ్యర్థించారు. అభ్యర్థి స్క్రూటినీ పూర్తయిన తరువాత ఎన్నికల గుర్తును అభ్యర్తించే విషయంలో పొరపాటు జరిగిందని తెలుపుతూ, తనకు గాజు గ్లాసు గుర్తుతో పోలిన పెన్ స్టాండ్ గుర్తును కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారని చెప్తూ నామినేషన్ పత్రాల్లో అనుమానాస్పద పత్రాలు జత చేసే ప్రయత్నం పిఠాపురం అధికారులు చేశారు..." అంతటితో ఆగకుండా సంబంధిత అభ్యర్థికి పెన్ స్టాండ్ గుర్తును కేటాయించే ప్రయత్నం కూడా ఎన్నికల కమిషన్ అధికారులు చేపట్టారు.

* గాజు గ్లాసు గుర్తుతో పోలిన పెన్ స్టాండ్ గుర్తుకు ఓట్లు బదలాయించే కుట్ర జరుగుతోందా..?

నామినేషన్ పత్రాలు అందజేసే విషయంలో పొరపాటు చేశాను అని స్వయంగా లిఖిత పూర్వకంగా రాసిచ్చిన అభ్యర్థి నామినేషన్ పత్రాలను తిరస్కరించకుండా, దానిలో మరో అనుమానాస్పద పత్రాలు జత చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. అడిగిన వెంటనే గాజు గ్లాసు గుర్తుతో పోలిన పెన్ స్టాండ్ గుర్తును కేటాయించే ప్రయత్నం చేయడం అనుమానాలకు తావిస్తోంది. గాజు గ్లాసు గుర్తుతో పోలిన పెన్ స్టాండ్ గుర్తును కేటాయించడం ద్వారా జనసేన పార్టీ అభ్యర్థి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వేసే ఓట్లను గాజు గ్లాసు గుర్తుతో పోలిన పెన్ స్టాండ్ గుర్తుకు బదలాయించే కుట్ర జరుగుతోందనే అనుమానాలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్వయంగా కార్యాలయంకు వెళ్లి పిఠాపురం అధికారులను సంభందిత అంశం గురించి వాకబు చేయగా పొంతన లేని సమాధానాలు ఇచ్చారు.



## ఆల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ మద్దతు కూటమికే

* మతం పేరుతో నమ్మించి నట్టేట ముంచిన పార్టీకి ఇకపై తాము సపోర్ట్ చేయమని తేల్చి చెప్పిన ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్

శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా చేబ్రోలులో పవన్ కళ్యాణ్ గారి గృహంలో ఆల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ సభ్యులు నాగబాబు గారిని, పవన్ కళ్యాణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదే సందర్భంలో మతం పేరుతో మమ్మల్ని ప్రస్తుత ప్రభుత్వ పార్టీ నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టియన్స్ అంటే కేవలం ఒక పార్టీకే ఓటు వేస్తారని అపోహలు కల్పించడం తగదన్నారు. మంగళగిరిలో పవన్ కళ్యాణ్ గారిని కలిసి మాట్లాడిన తర్వాత ఆయన తమకు మద్దతుగా ఉంటారని తెలపడం ఎనలేని ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. దానికి తగ్గట్టుగానే రాజానగరం సభలో క్రిస్టియన్స్ కి తాను అండగా ఉంటానని లక్షలాదిమంది ప్రజల మధ్యలో ప్రకటించడంతో తాము కృతజ్ఞతలు చెప్పడంతో పాటు మద్దతు కూడా తెలపడానికి వచ్చామన్నారు. పవన్ కళ్యాణ్ గారి నిబద్ధత, వ్యక్తిత్వం నచ్చి రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ గారి కోరిక మేరకు తమ మద్దతు కూటమికి ఉంటుందన్నారు. ఇప్పటికే తమ చర్చిల్లో అందరికీ కూటమికి సహకరించాలని తెలిపామని కూడా చెప్పుకొచ్చారు. ముందుగా నాగబాబుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు కడప నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పరిశుద్ధ బాబు, వైస్ ప్రెసిడెంట్ అడపా ప్రసాద్, సెక్రటరీ ముంగి యెహోషువ తదితర కార్యవర్గం పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 30 ఏప్రిల్ 2024




# వచ్చేది కూటమి ప్రభుత్వమే ... వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోతోంది



* సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం
* వైసీపీకి ఓటు వేస్తే మన ఆస్తులు పోతాయి
* పిఠాపురం మండలంలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన శ్రీ పవన్ కళ్యాణ్
* రోడ్ షోకు పోటెత్తిన యువత, మహిళలు
* మండుటెండను సైతం లెక్కచేయక ఆరు గంటల పాటు నిర్విరామంగా రోడ్ షో
* ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ ముందుకు కదిలిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో వచ్చేది "జనసేన – తెలుగుదేశం – బీజేపీ" కూటమి ప్రభుత్వమేనని... వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. అరటి పండు తొక్క ప్రభుత్వాన్ని చెత్త బుట్టలో పడేసే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సాగు నీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పిఠాపురం తెలుగు దేశం ఇంఛార్జి శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ గారు, కాకినాడ లోక్ సభ ఎన్.డి.ఏ. అభ్యర్థి శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గారు, పిఠాపురం బీజేపీ నాయకుడు శ్రీ కృష్ణంరాజు గారు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "రాష్ట్రం బాగుండాలి, ప్రజలకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించే వాడిని. అది దృష్టిలో పెట్టుకొనే 2014లో ఏమీ ఆశించకుండా తెలుగుదేశం, బీజేపీలకు మద్దతు ఇచ్చాను. వారి గెలుపునకు కృషి చేశాను.



### * ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన మొహంలో ప్రశాంతత పోలేదు

వైసీపీ అధికారంలోకి వచ్చాక వాళ్ల నాయకుల దౌర్జన్యాలు, దాష్టీకాలు పెరిగిపోయాయి. ఉత్తరాంధ్రలో బీజేపీ నాయకుడిని నడిరోడ్డుపై కత్తితో పొడిచారు. అక్రమ కేసులు బనాయించి చంద్రబాబు గారిని అరెస్ట్ చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అకారణంగా అరెస్ట్ చేయడం బాధనిపించింది. రాజమండ్రి జైల్లో చంద్రబాబు గారిని కలిసినప్పుడు ఆయన ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా ఉన్నారు. ఇది రాజకీయం.. దెబ్బలు సహజం. ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా ముందుకు కదలాలి అని అన్నారు. ఇలాంటి నాయకుడు ఉండటం వల్లే ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ క్యాడర్ చెక్కు చెదరలేదు. ధర్మో రక్షతి రక్షితః అంటే ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. రాజమండ్రి జైల్లో చంద్రబాబు గారితో మాట్లాడి వచ్చిన తరువాత మనసుతో స్పందించి పొత్తు ప్రకటన చేశాను. నైరాశ్యంలో ఉన్న తెలుగుదేశం క్యాడర్ కు అండగా నిలబడ్డాను. 2021లోనే చెప్పాను.. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని అందులో భాగంగానే మమ్మల్ని మేము తగ్గించుకొని పొత్తు పెట్టుకున్నాం. వర్మ గారిని చట్ట సభలకు పంపించే బాధ్యత తీసుకుంటాం. ఆయనకు అన్ని విధాల సంపూర్ణ మద్దతు ఇస్తాను.

### * వైసీపీకి ఓటు వేస్తే మన ఆస్తులు పోతాయి

జగన్ మన భూములు దోచుకోవడానికి ప్రమాదకరమైన జీవోలు తీసుకొస్తున్నాడు. ఇదివరకు దున్నేవాడిదే భూమి అనే వారు. ఇప్పుడు వైసీపీకి ఓటు వేస్తే దున్నని భూమి కూడా వైసీపీ నాయకులకు వెళ్లిపోయేలా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తున్నాడు. మన భూమి మన హక్కు కాదా..? జగన్ తాతల ఆస్తినా..? రేపు భూమిని పసుపు కుంకుమ కింద ఇవ్వాలన్నా, తాకట్టుపెట్టాలన్న ఒరిజనల్స్ పత్రాలు కావాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కింద మన ఒరిజినల్స్ ప్రభుత్వం వద్ద ఉంటుంది. మన దగ్గర కేవలం జిరాక్స్ లు మాత్రమే ఉంటాయి. వైసీపీకి ఓటు వేస్తే అందరి ఆస్తులు పోతాయి. మన భూములకే దిక్కు లేదంటే అసైన్డ్ భూముల పరిస్థితి ఏంటీ? ఎత్తిపోతల పథకాలకు డబ్బులు లేవు కానీ ఒక్క మద్యంలోనే వేలకోట్లు దోచుకున్నారు. మన నియోజకవర్గంలో ఉన్న చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తయ్యేలా చేస్తాం.



### * ఓడిపోతారని తెలిసే అసత్య ప్రచారం : శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ

పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి శ్రీ వర్మ గారు మాట్లాడుతూ "పిఠాపురంలో వైసీపీ ఓడిపోతుందని తెలిసే బ్లూ మీడియా వారం రోజులుగా దుష్ప్రచారం చేస్తోంది. నేను వైసీపీలోకి వెళ్లిపోతున్నట్లు అసత్య ప్రచారాలు చేస్తోంది. నేను మాట ఇచ్చానంటే ప్రాణం పోయినా వెనక్కి తగ్గను. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, శ్రీ చంద్రబాబు గారికి మాట ఇచ్చాను. పిఠాపురం నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తానని చెప్పాను. దానికి కట్టుబడి నిజాయతీగా కష్టపడి పనిచేస్తున్నాను" అన్నారు.

### * ర్యాలీలో పోటెత్తిన జనం

పిఠాపురం నియోజకవర్గంలో జనసేన ప్రభంజనం ఖాయమైపోయింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రచారానికి అడుగు కదిపితే మద్దతుగా పదం కలుపుతూ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సోమవారం పిఠాపురం మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షో అందుకు నిలువెత్తు నిదర్శనం. శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాక సమాచారం తెలుసుకున్న పిఠాపురం గ్రామీణులు రోజువారీ పనులు మానుకుని మరీ ఆయనకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలికారు. రోడ్ షో ఆద్యంతం ఆయన వెంట కదిలారు. జన సైనికుల కేరింతలు, పిఠాపురం నియోజకవర్గ ప్రజల జేజేల మధ్య సోమవారం 10 గంటలకు మొదలైన రోడ్ షో మండుటెండను సైతం లెక్కచేయక ఆరు గంటలపాటు నిర్విరామంగా సాగింది. ప్రజలకు గాజు గ్లాసు గుర్తు చూపుతూ ఓటు వేయాలని కోరుతూ.. తనకు మద్దతుగా వచ్చిన ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ, ఆత్మీయంగా ముందుకు వచ్చిన వారిని ప్రచార రథంపై నుంచే హత్తుకుంటూ, పర్యటించిన ప్రతి గ్రామాన సమస్యలు తెలుసుకుంటూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి రోడ్ షో న భూతో న భవిష్యత్ అన్న చందంగా సాగింది.

### * ఆత్మీయ పలకరింపులు... ఆడపడుచుల హారతులు




సోమవారం ఉదయం 10 గంటలకు చెందుర్తి జంక్షన్ నుంచి మొదలైన శ్రీ పవన్ కళ్యాణ్ గారి రోడ్ షో గొర్రెల కాపరుల పలకరింపుతో మొదలయ్యింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని తమ వద్ద ఉన్న కంబళితో సత్కరించి గొర్రె పిల్లను బహూకరించారు. జనసేనానికి భారీ విజయం సిద్ధించాలని ఆకాంక్షించారు. గొర్రెల కాపరులు ఆత్మీయంగా ఇచ్చిన గొర్రెపిల్లను స్వీకరించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారికి ధన్యవాదాలు తెలిపారు. అక్కడి నుంచి జనసేన, టీడీపీ కార్యకర్తలు వేలాదిగా ద్వి చక్ర వాహనాలు, కార్లతో అనుసరించగా, కూటమి జెండాల రెపరెపల మధ్య రోడ్ షో మొదలయ్యింది. ప్రతి అడుగునా గజమాలల ఆత్మీయ సత్కారాలు, ఆడపడుచుల హారతుల మధ్య ఒక్క రోజులో సుమారు 20 గ్రామాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు చుట్టారు. చందుర్తి జంక్షన్ నుంచి మొదలైన రోడ్ షో వన్నెపూడి, కొడవలి, వెల్దుర్తి, దొంతమూరు, బి. కొత్తూరు, తిమ్మాపురం, గోకివాడ, జములపల్లి, నరసింగపురం, యల్.యన్.పురం, కోలంక, విరవాడ, విరవ, మంగితుర్తి, మల్లం, జల్లూరు, ఎఫ్.కె.పాలెం, కందరాడ, కుమారపురం తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణుల ఉత్సాహం మధ్య కొనసాగింది. రోడ్ షో సాగిన ప్రతి గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున ఇళ్లు విడిచి రోడ్ల మీదకు వచ్చి మద్దతు తెలిపారు. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి మీ వెంటే మేమంటూ నినదించారు. ప్రతి ఇంటా గాజు గ్లాసు గుర్తులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించి భారీ మెజారిటీతో గెలిపిస్తామంటూ మాటిచ్చారు. పిఠాపురం ప్రజల ఉత్సాహం చూసి మండుతున్న ఎండను సైతం లెక్క చేయక ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తు, తనతో పాటు ఎంపీ అభ్యర్థి శ్రీ ఉదయ్ శ్రీనివాస్ కి గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేయాలని కోరారు. గ్రామాల్లో జనోత్సవం చూస్తే వచ్చే రోజుల్లో జనసేనోత్సవం ఖాయం అన్న రీతిలో యాత్ర సాగింది. మధ్య మధ్యలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉత్సాహపరిచారు.

# శతఘ్ని న్యూస్


జనగళమే మా గళం

మంగళవారం, 30 ఏప్రిల్ 2024









# వైసీపీ నాశనం శివాజ్ఞ

* శ్రీశైలం మల్లికార్జునుడికి కావాలనే మహా కుంభాభిషేకం ఆపేశారు
* జగన్ కు అరిష్టం అని కొందరు జ్యోతిష్యులు హెచ్చరించడంతోనే ఈ ఘాతుకం
* రాష్ట్రానికి పట్టిన దెయ్యాన్ని ప్రజలే వదిలించాలి
* ప్రతి ఎన్నికకు హత్య, దెబ్బ తగిలితేగాని జగన్ కు శాంతి ఉండదు
* సామాన్యుడి బతుకు దెబ్బ కంటే, జగన్ గులకరాయి దెబ్బ పెద్దదా..?
* వైసీపీ పాలనలో ప్రజాధనం అడ్డగోలుగా పందేరం
* కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులు, పోలీసుల పెండింగ్ బకాయిలు తీరుస్తాం
* తాడేపల్లిగూడెం ప్రాంతాన్ని రవాణా, ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం
* తాడేపల్లిగూడెం వారాహి విజయభేరి సభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

'శ్రీశైలం మల్లికార్జునుడికి తరతరాలుగా వస్తున్న మహా కుంభాభిషేకం క్రతువును వైసీపీ కావాలనే వాయిదా వేస్తూ వస్తోంది. ఓ ప్రణాళిక ప్రకారమే ఆ పవిత్ర కార్యాన్ని జరిపించలేదు. దక్షిణాయనంలో ఉన్న శివుడికి మహా కుంభాభిషేకం చేస్తే జగన్ కు పదవీ గండం అని కొందరు జ్యోతిషులు చెప్పడంతోనే కార్యక్రమాన్ని ఇప్పటికి రెండు పర్యాయాలు ఏ కారణం చెప్పకుండా రద్దు చేశార'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. ఇటీవల కొందరు పెద్దలు గట్టిగా నిలదీస్తే ఎండలు బాగా ఎక్కువగా ఉన్నాయని కొత్త కథలు చెబుతున్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని వైసీపీ కావాలని ఆపేసింది.. ఇది ఆదిదేవుడైన శివుడికి ఆగ్రహం కలిగించే నిర్ణయం అవుతుందన్నారు. కచ్చితంగా శివుడు మూడో కన్ను తెరిస్తే, ఆ మంటల్లో వైసీపీ కాలిపోతుంది. కారణం అయిన వారు సర్వనాశనం అవుతారని ఆయన హెచ్చరించారు. సోమవారం తాడేపల్లిగూడెం నియోకవర్గంలో నిర్వహించిన వారాహి విజయభేరీ యాత్రలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, నరసాపురం ఎంపీ అభ్యర్థి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మలను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ ''దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ గారు శ్రీశైలం శివుడికి మహా కుంభాభిషేకం విషయంలో రకరకాల మాటలు చెబుతున్నారు. ప్రజలను మభ్య పెడుతున్నారు. ఒంటిమిట్ట రామచంద్రస్వామి దేవస్థానంలో కళ్యాణం రోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ముఖం చాటేస్తే, దేవాదాయశాఖ మంత్రి ఆ బాధ్యతను తీసుకోవాలి. కాని అనూహ్యంగా ఇసుక దొంగ, మైనింగ్ దొంగ అయిన పెద్దిరెడ్డిని పట్టు వస్త్రాలు ఇచ్చేందుకు పంపారు. నువ్వు పరిపాలన చేయమంటే, వారి మోచేతి అంబలి తాగుతాను అనుకునే వారితో ఏం మాట్లాడతాం. వైసీపీ నాయకులు శివాలయంలో అర్చకుల మీద దాడులు చేస్తారు. భీమవరం సోమశ్వర ఆలయంలో అర్చకుడి యజ్ఞోపవీతం తెంచి వారిని అవమానిస్తారు. వీళ్లను ఎవరూ ఏమీ చేయలేరని వీరి అహంకారం. వీళ్లను బలంగా ఎదిరించడానికి ప్రజలే పోరాట సమూహాలుగా మారాలి.

2019 లో ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని నిలువునా మోసం చేసిన దొంగ మళ్లీ వస్తున్నాడు. ఆయన గెలవాలి అంటే, ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఎవరో ఒకరు చచ్చిపోవాలి లేదా ఏదో ఒక దెబ్బ తగలాలి. ఏదో ఒకటి కూల్చివేస్తే తప్ప ఆయనకు నిద్రపట్టదు. విధ్వంసం, వినాశనం మాత్రమే ఒంట బట్టించుకున్న ఆ దొంగకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి. లేకుంటే రాష్ట్రాన్ని కాపాడటం ఆసాధ్యం. 2019 నుంచి 2024 వరకు ఓ దెయ్యాన్ని నమ్మి భూజాలపై ఎక్కించుకొని తిరగాం. ఇకనైనా కనువిప్పు కలిగి ఆ దెయ్యాన్ని రాష్ట్రం బయటకు పంపుదాం. ఆంధ్రప్రదేశ్ ను రక్షించుకునే బాధ్యతను నెరవేరుద్దాం. యువతరం దీనిపై లోతుగా ఆలోచించాలి. ముఖ్యంగా మహిళలు రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై గళమెత్తాలి. వారు ముందుకు వస్తేనే మనం మళ్లీ రాష్ట్రాన్ని బతికించుకోవచ్చు. జగన్ కు చిన్న గులకరాయి దెబ్బ తగిలితేనే దెబ్బ తగిలినట్టా..? దానికే నొప్పి. మంట ఉంటుందా..? భవన నిర్మాణ కార్మికులు జగన్ తీసుకొచ్చిన ఇసుక విధానంతో కూలి పనులు కోల్పోయి 39 మంది ఆకలితో చనిపోతే దెబ్బ తగలదా..? 15 ఏళ్ల బాలుడ్ని చెరకు తోటలో పెట్రోలు పోసి హత్య చేస్తే నొప్పి ఉండదా..? ఓ దళితుడ్ని హత్య చేసి, వాళ్లింటికే డెడ్ బాడీని డోర్ డెలివరీ చేస్తే ఆ పేద కడుపులు మండవా..? సామాన్యుడి బతుకులు పోయినా, వారి జీవితాలు రోడ్డున పడిపోయినా చీమకుట్టినట్లు ఉండదా..? జగన్ కు చిన్న గులకరాయి దెబ్బ తగిలితే మాత్రం మామూలు హడావుడి ఉండదు. ఇదే నాకు ఆవేదన కలిగిస్తోంది. జగన్ కు వస్తేనే కష్టం. సామాన్యుడికి వస్తే మాకు పట్టదు అన్నట్లుగా పాలన తయారైంది. ఇది మారాలి. సామాన్యుడి కష్టం పట్టించుకునే పాలన రావాలి.

### * సలహాదారుల జీతాలకే రూ.640 కోట్ల ప్రజా ధనం వృథా

దేశాన్ని పాలించే ప్రధాని శ్రీ మోదీ గారి నెల జీతం రూ.1.60 లక్షలు. జగన్ ప్రభుత్వంలో ఆయన నియమించుకున్న 89 సలహాదారులకు ప్రజాధనం నుంచి వెచ్చించిన సొమ్ము రూ.640 కోట్లు. వీరిచ్చిన సలహాలు ఏమిటనేది ఎవరికీ తెలీదు. ఎవరికీ అర్ధం కాదు. వాలంటీర్ల సన్మానం కోసం రూ.710 కోట్లు ఖర్చు చేశారు. వాలంటీర్లకు సాక్షి పేపర్ వేసినందుకు రూ.600 కోట్లు ఇచ్చారు. ఇలా ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా పందేరం చేశారు. అదే డబ్బును విద్యార్థుల ఫీజు రియంబర్సుమెంటుకో, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధికో, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు ఇచ్చేందుకో వెచ్చించి ఉంటే చాలా సమస్యలు తీరేవి. జగన్ కు జనం సమస్యలు పట్టవు కాబట్టి ఆ పని చేయడు.



### * జగన్ పై చీటింగ్ కేసు పెట్టాలా..?

ఉద్యోగులు ప్రభుత్వం వద్ద దాచుకున్న పీఎఫ్ సొమ్మును జగన్ వాళ్లకే తెలియకుండా మళ్లించాడు. పీఎఫ్ డబ్బులు ఏవని అడిగితే స్పందించడు. మనం ఒకరి వద్ద డబ్బు దాచుకుంటే, అతడు మోసం చేస్తే చీటింగ్ కేసు పెడతాం. మరి జగన్ ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న డబ్బును వారికే తెలియకుండా మళ్లిస్తే ఎవరిపై కేసు పెట్టాలి. ఎవరిని నిందితులుగా చూడాలి. జగన్ చేసిన మోసాన్ని ఎన్నికల సమరంలో ప్రజాకోర్టులోనే తేలుద్దాం. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బకాయిలున్నాయి. అలాగే పోలీసులకు సంబంధించి భారీగా రావాల్సిన డబ్బులు ప్రభుత్వం ఇవ్వలేదు. ఒక్కో కానిస్టేబుల్ కు సుమారు రూ.1.50 లక్షలు మేర రావల్సి ఉంది. ఉద్యోగులకు సంబంధించి హెల్త్ ఇన్సూరెన్స్ సక్రమంగా పనిచేయడం లేదు. హెల్త్ కార్డులు ఆస్పత్రులు తీసుకోని పరిస్థితి ఉంది. సకాలంలో పింఛన్లు అందవు... వేతనాలు రాని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. అన్ని సమస్యల మీద నాకు అవగాహన ఉంది. కూటమి ప్రభుత్వంలో వీటిపై దృష్టి పెడతాం.

### * భవన నిర్మాణ కార్మికులకు నా వంతు సహాయం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించిన వాడు క్లాస్ వార్ గురించి మాట్లాడుతున్నాడు. భవన నిర్మాణ కార్మికులు పేదవారే కదా..? మరి వారి డబ్బును మళ్లించి, పేదవాళ్లకు మంచి చేసినట్లు బిల్డప్ ఇస్తున్నాడు. వచ్చే ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి డబ్బులను కేవలం వారికే చెందేలా చూస్తాను. దీనికోసం ప్రత్యేకంగా ఉత్తర్వులు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటాను. నేను 2019లో రెండు చోట్ల ఓడిపోయినపుడు మొదట భవన నిర్మాణ కార్మికుల సమస్య మీదనే గళం ఎత్తాను. ఆ రోజు వారిచ్చిన ధైర్యం నన్ను ముందకు నడిపింది. వారికి అండగా నిలిచి, వారి సంక్షేమ నిధికి నా వంతుగా రూ.కోటి సహాయం చేస్తాను. వారి ఇంట్లోని వాడిగా వారికి ఏ కష్టం వచ్చినా నేను చూసుకుంటాను.

### * మా జనసేన బాహుబలి మీకు చాలు

తాడేపల్లిగూడెంలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా, ఏ కొత్త దుకాణం తెరవాలన్నా కే టాక్స్ ను వసూలు చేస్తున్నట్లు తెలిసింది. సైకిల్ షాపు దగ్గర నుంచి పెద్ద కాంప్లెక్స్ వరకు అందరూ ఈ ఎమ్మెల్యేకు భయపడి బతకాలా..? ఈ ఎమ్మెల్యే గతంలో టిక్కెట్ ఇప్పించాలని నన్ను కోరాడు. నేను ఇప్పించలేకపోయినందుకు కోపం పెంచుకొని ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు. మెదడుకు కొవ్వు పట్టి ఏదేదో చెబుతున్నాడు. ఇలాంటి కొట్టు సత్యనారాయణకు మా జనసేన బాహుబలి శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి లాంటి వ్యక్తి చాలు. కొట్టు గారి సంగతి మా బాహుబలి చూసుకుంటాడు. చిన్న ఇంటికి రూ.5 లక్షలు, పెద్ద ఇల్లు అయితే రూ.25 లక్షల వరకు కే టాక్స్ వసూలు చేస్తున్నారు. బంధువుల వద్ద కూడా లంచాలు తీసుకున్న చరిత్ర ఈ ఎమ్మెల్యేది. ఇలాంటి అవినీతి నాయకులను శ్రీ మోదీ గారి గ్యారెంటీతో సరైన సమాధానం చెబుతాం. ఎమ్మెల్యే అనుచరులు టీటీడీ టిక్కెట్లను బ్లాకులో అమ్ముకుంటున్నారు. శారదా లైబ్రరీ భూముల మీద కన్నేశాడు. ఆర్టీసీ బస్టాండు దగ్గర రూ.1.50 కోట్ల షాపింగ్ కాంప్లెక్సు కు టెండరు పెట్టాడు. నియోజకవర్గంలో ఏ లే అవుట్ వేసినా దానిలో కమీషన్ ఈ ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిందే. లేకుంటే వేధింపులు, కేసులు, బెదిరింపులు తప్పడం లేదు. ఇలాంటి ఎమ్మెల్యేను ఇంటికి పంపాల్సిన సమయం వచ్చేసింది. తాడేపల్లిగూడెంలో రవాణా రంగం మీద ఆధారపడిన వారు ఎక్కువ. వారు ఇటీవల గ్రీన్ టాక్సు సమస్యను నా వద్దకు తీసుకొచ్చారు. దానిపై కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా నిర్ణయం తీసుకుంటాను. అలాగే రవాణాకు కనెక్టవిటీ పెంచుతాం. మార్కెట్ హబ్ గా తీర్చిదిద్దుతాం. ఎయిర్ పోర్టు భూములకు రెగ్యులరైజ్ సమస్య ఉంది. దీన్ని తీరుస్తాం. మిలట్రీ మాధవరం గ్రామస్తులు అడిగిన మిలటరీ క్యాంటీన్ ఏర్పాటుకు రక్షణ శాఖ అధికారులతో మాట్లాడుతాను. తాడేపల్లిగూడెంకు వచ్చిన ఎన్ఐటీకు అనుసంధానంగా ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ ను తీసుకొచ్చి ఎడ్యుకేషన్ హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం. యువతకు స్కిల్ డవలప్మెంటు నేర్పించి, వారిని స్వయం ఉపాధిలో అత్యున్నతంగా తీర్చిదిద్దుతాం. బూతులు తిట్టుకునే అసెంబ్లీ ఉండదు. ప్రజా సమస్యలపై లోతుగా చర్చించి, తగిన పరిష్కారం చూపించే శాసనసభను కూటమి ప్రభుత్వంలో చూస్తారు. తప్పు జరిగితే ప్రజలే తిరగబడాలి. ఆ కోపం వారికే రావాలి. వైసీపీ వాళ్లు పెట్టి పుట్టలేదు అని గుర్తుంచుకోండి. వాళ్లదీ మనలాంటి రక్తమే. మానవ హక్కులకు భంగం వాటిల్లితే ప్రజల్లోనే మార్పు రావాలి. వారి నుంచే అసలైన పోరాటం మొదలు కావాలి. జనసేన పార్టీ నుంచి గెలిచే ప్రతి ఎమ్మెల్యే బాధ్యతాయుతంగా ఉంటారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే పాలన చేస్తుందని నేను హామీ ఇస్తున్నాను. ఎవరింట్లో కష్టం వచ్చినా అండగా నిలబడే శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. నా కష్టకాలంలో ఆయన నాకు వెన్నంటే నిలిచారు. అలాంటి వ్యక్తికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలబడాలి. శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారికి గాజు గ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థిగా శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ గారికి కమలం గుర్తుపై ఓటు వేయండి'' అని కోరారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 ఏప్రిల్ 2024







## పవన్ కళ్యాణ్ ప్రచార కార్యక్రమానికి తరలి వెళ్ళిన జ్యోతుల

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: శాసనసభ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయుచున్న కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రచారం కార్యక్రమంలో పాల్గొనుటకు జిల్లాజనసేన కార్యదర్శి & పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసు స్వగ్రామమైన దుర్గాడ గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి వెళ్ళుటకు జనసేన, తెలుగుదేశం, బిజెపి జండాలను ఊపి ర్యాలీని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ర్యాలీగా జ్యోతుల శ్రీనివాసు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులతో కలిసి చేబ్రోలు జనసేనాని నివాసానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ గెలుపు ఖాయం అయిందని కానీ భారీ మెజార్టీ దిశగా జనసేన, తెలుగుదేశం, బిజెపి కేడర్ పనిచేస్తుందని కాబట్టి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం గ్యారెంటీ అని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. అనంతరం జ్యోతుల శ్రీనివాస జనసేనాని పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి తంగేళ్ళ ఉదయ శ్రీనివాస్, టిడిపి ఇన్చార్జి యస్.వి.వి యమ్ వర్మ, బిజెపి ఇన్చార్జి బుర్రా కృష్ణంరాజు యితర నాయకులతో, జనసైనికులు, వీరమహిళలతో కలిసి బయలుదేరి చెందుర్తి, వన్నెపూడి, కొడవలి జంక్షన్ మీదుగా వెల్దుర్తి తదితర ప్రాంతాలలో జరిగే ప్రచార కార్యక్రమానికి బయలుదేరి వెళ్ళారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జనసేన నాయకులు & దుర్గాడ జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ కందా శ్రీనివాస్, జనసేన మండల ప్రచార కమిటి సభ్యులు ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివబాబు, శాఖ సురేష్, వట్టూరి శ్రీను, దడాల రాజబాబు దుర్గాడ గ్రామ జనసేన సీనియర్ నాయకులు దంగేటి నాగేశ్వరరావు, రావుల తాతారావు, దేశిలింక బాస్కరరావు, మేడిబోయిన సత్యనారాయణ, మొగిలి శ్రీను, జ్యోతుల సీతరాంబాబు, సఖినాల రాంబాబు, చేశెట్టి భద్రం, సాధనల చంటిరాము, కాపారపు వెంకటరమణ, కొప్పల చక్రదర్, పోలం త్రిమూర్తులు, జ్యోతుల గొపి, యండపల్లి నరేష్, అయినవిల్లి రాజు, జ్యోతుల వాసు, కొలానారాయణరావు, జీలకర్ర బాను, మంతెన గణేష్, నేమాల కన్నయ్య, ఆకులవెంకటస్వామి, జ్యోతుల వీరబాబు, అయినవిల్లి రామకృష్ణ, ములగపాటి ప్రకాష్, శివకొటి వెంకటరమణ, విప్పర్తి శ్రీను, పెదపాటి అప్పలస్వామి గొల్లు సునీల్ కుమార్, శివకోటి అర్జునుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సారవలో మనకోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం మండలం, సారవలో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టిడిపి బిజెపి పార్టీ బలపరిచిన నర్సాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, టిడిపి మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కోవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, బళ్ల ఆంజనేయులు, మెడిచర్ల కృష్ణా రావు, గన్నబత్తుల దుర్గాప్రసాద్, గన్నబత్తుల ఏసు నాయుడు, ఈవన కొండలరావు, చిన్నిమిల్లి రాంబాబు, మేడిది చిట్టిబాబు, బళ్ల శ్రీను, కంకటాల కొండ, పోతుల చంద్రశేఖర్ మరియు నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థుల మీద దాడి పిరికి పందచర్య



శతఘ్ని న్యూస్: రైల్వే కోడూరు: పెనగలూరు మండలంలో వైసీపీ పార్టీ ఓటమి తప్పదని తెలిసి కూటమి నాయకుల మీద తమ గుండాలచేత దాడి చేయించడం, తుపాకులు చూపి బెదిరించి భయబ్రాంతులకు గురిచేసిన చర్యను తీవ్రంగా ఖండిఒచారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యకు తావులేదని, ఇది నీతిమాలిన పనిఅని తీవ్రంగా విమర్శించారు... పెనగలూరు మండలంలో చిన్నవెంగల్ రెడ్డి చంద్రబాబు గారి సమక్షంలో టీడీపీ లో చేరారని ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే గూండాలు బెదిరించి, భయపెట్టి బలవంతాన వైసీపీ కండువాకప్పి ఆయనిని లాకెళ్లారు.. నిన్నటి రోజు మరొక మాకూటమి నాయకుడు వెంకటేశ్వరరెడ్డి గారి ఇంటి మీద చిత్తూరు నుంచి వచ్చిన ఎంపీ అనుచరులు దాడిచేసి తుపాకితో బెదిరించి ఊరిలో ఉండద్దు ఎన్నికలు ఐపోయినంతవరకు అని బెదిరించడం సభ్యసమాజం సిగ్గు పడే చర్య అని ఆయన తెలియపరిచారు.. ఈ విషయం సీరియస్ గా తీసుకుని ఎస్ పి గారికి ఫిర్యాదు చేయడమే కాకుండా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారికి, టీడీపీ ఇంచార్జ్ రూపానంద రెడ్డిగారి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు గారికి మరియు ఈ సి గారికి కూడా ఈ విషయాన్ని తెలుపడం జరిగింది. ఇలాంటి నీచమైన చర్యలతో గెలుస్తామనుకోవడం మీ భ్రమ.. ఎన్.డి.ఏ కూటమి విజయం ఎప్పుడో ఖరారు అయిందని, ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారు మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృతమైతే గట్టిగా సమాధానం చెబుతామని పెనగలూరు ప్రచారం ఉదృతం చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రతో పాటు సీనియర్ టీడీపీ నాయకులు కొమ్మన వెంకట సుబ్బారెడ్డి, సంగరాజు శ్రీధర్ రాజు, సూర్యాల ధర్మయ్య, తురక చంగల్ రాయుడు ఈశ్వరయ్య, దాడిశెట్టి మల్లికార్జున, జనసేన పార్టీ నుంచి రామ రాజ, తాతంశెట్టి నరసింహ ప్రసాద్ తిమ్మిశెట్టి మణి, పుల్లగంటి శివ, తురక వెంకటేష్, బీజేపీ నుంచి మండలాధ్యక్షుడు బాపూజీ కొమ్మన నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## ఇండుగపల్లి గ్రామంలో అంకా రెడ్డి విస్తృత ప్రచారం




శతఘ్ని న్యూస్: కోటనందూరు మండలం, ఇండుగపల్లి గ్రామంలో సోమవారం తుని నియోజకవర్గ జనసేన నాయకులు అంకా రెడ్డి రాజా శేషు కాకినాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి తంగెల్ల ఉదయ్ శ్రీనివాస్ గారిని, మరియు తుని అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థిని శ్రీమతి యనమల దివ్య గారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని, స్థానిక టీడీపీ మరియు జనసేన నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి విస్తృత ప్రచారం చెయ్యడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 ఏప్రిల్ 2024




## ఇంటింటికీ జనసేన – టిడిపి – బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం

శతఘ్ని న్యూస్: రాజానగరం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన వారి కుమార్తె బత్తుల వందనాంబిక. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణని గెలిపించండి!

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: వీరఘట్టం మండలం, పెద్దూరు వివిధ గ్రామాల్లో కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి “నిమ్మక జయకృష్ణ” గారిని గెలిపించవలసిందిగా మహాకూటమి నేతలు ఓటర్ మహా మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు నిమ్మక పాండురంగారావు, జనసేన పార్టీ, మండల పార్టీ నాయకులు సతివాడ వెంకటరమణ, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన ఉదయ భాస్కర్, వీరఘట్టం మండల జనసేన నాయకులు గర్భాపు నరేంద్ర, లింగాల చంటి, వజ్రగడ రవికుమార్, మత్స్య పుండరీకం, కడగల హరి, బి.పి నాయుడు మరియు, స్థానిక, జనసేన నాయకులు బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## తునిలో ఎన్.డి.ఏ కూటమి జనసేన, టీడీపీ, బీజేపీ ప్రచార జోరు




శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గం: గత వారం రోజులుగా తుని నియోజకవర్గంలో మార్నింగ్ గుడ్ మార్నింగ్ జనసేన అనే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుంది. అలాగే సాయంత్రం 4 గంటలనుండి 8 గంటలవరకు టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కార్యకర్తలతో ఇంటి ఇంటికి ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ కార్యక్రమం పార్లమెంట్ ఇంచార్జ్ మధు వీరేష్ ఆధ్వర్యంలో తుని నియోజకవర్గం సమన్వయ కర్త చోడిశెట్టి గణేష్, ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రటరీ పలివెల లోవరాజు, సెక్రటరీ నాగేంద్ర, మండల అధ్యక్షులు, చూచనలతో బోనం చినబాబు, అద్దేపల్లి బాలాజీ, గట్టెం నాగబాబు, బొప్పన రాంబాబు, తేనే శేషు, వంగలపూడి వంశీ, భాస్కర్, ముక్కురుపు శివ, కనిగిరి ప్రకాష్, మరియు తుని నియోజకవర్గ, జనసైనికులు పాల్గొనటం జరిగింది.

## 42వ డివిజన్ లో కేశినేని వెంకట్ ప్రచారం



శతఘ్ని న్యూస్: విజయవాడ: కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్ సోమవారం 42వ డివిజన్ లో పర్యటించారు. జనసేన బిజెపి బలపరిచిన కూటమి టిడిపి పార్లమెంటు అభ్యర్థి గౌరవనీయులు కేశినేని శివనాథ్ (చిన్ని) గారిని సైకిల్ గుర్తు పైన.. టిడిపి జనసేన బలపరిచిన కూటమి బిజెపి అసెంబ్లీ అభ్యర్థి గౌరవనీయులైన యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అదేవిధంగా స్థానిక సమస్యలన్నిటిని కుటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ మాట్లాడుతూ మరొకసారి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాకట్టు పెట్టడానికి ఇంకా మన ఇల్లులు మాత్రమే ఉన్నాయి. అందుకని ఆలోచించి ఓట్లు వేయాలని చెప్పి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, టిడిపి అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, పెద్ది సతీష్, షహీద్, అశోక్, సుభాని, కరీముల్లా, కోడెబోయిన స్రవంతి మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగనమల మండలంలో అంబికా లక్ష్మీనారాయణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: అనంతపురం: ఉమ్మడి (జనసేన, తెలుగుదేశం, బిజెపి) ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం సింగనమల మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట ఓబులేసు సోమవారం ఎంపీ అభ్యర్థి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. సోమవారం సింగనమల మండల కేంద్రంలోని నాయన పల్లి క్రాస్, పెరవలి, పోతురాజు కాలవ, చక్రాయిపేట, బండమీద పల్లి, శివపురం గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించమని ప్రజలను కోరడం జరిగింది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ ఓటు వేసేది సైకిల్ గుర్తుపైనే అని ఎమ్మెల్యే ఎంపీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేస్తామని అభ్యర్థినీ గెలిపిస్తామని తెలియజేశారు. అనంతరం తోట ఓబులేసు మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ గారి గెలుపు కోసం మండల వ్యాప్తంగా మరియు నియోజకవర్గ వ్యాప్తంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వర్థం, నరసప్ప, తోట రామ్మోహన్, మధుశేఖర్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా శ్రీమతి బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, చిన్న కొండేపూడి గ్రామంలో చిడిపి మురళి తాటాకు ఇళ్లు ఫైర్ యాక్సిడెంట్లో పూర్తి కాలిపోవడంతో స్థానిక ఎన్.డి.ఏ నేతల ద్వారా విషయం తెలుసుకుని హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామనీ భరోసా ఇచ్చిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ మహిళా సాధికారత కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన – తెలుగుదేశం – బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్స్ అందరికీ జనసేన అండగా ఉంటుంది



శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: వాలంటీర్స్ అందరికీ జనసేన అండగా ఉంటుందని అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషు బాబు మీడియా ముఖంగా భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవనిగడ్డ నియోజకవర్గంలోని గ్రామ వాలంటీర్స్ అందరికీ జనసేన పార్టీ అండగా ఉంటుందని, రానున్న కాలంలో వాలంటీర్స్ వేతనం పెంచి ఇవ్వబోతున్నారు కాబట్టి మీరు ఎవరు రాజీనామాలు చేయవద్దు, శేషు బాబు భరోసా ఇచ్చారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 30 ఏప్రిల్ 2024






## శ్రీకాళహస్తి ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి!

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారు ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం, ముత్యాలమ్మ గుడి వీధి, జెట్టి పాలెం, నెహ్రూ స్ట్రీట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ కి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీ కి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఉమ్మడి ప్రభుత్వం లో పవన్ కళ్యాణ్ గారు, నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, జనసేన-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధం




శతఘ్ని న్యూస్: ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను నమ్మించి మోసగించడంలో సిద్ధహస్తుడనే విషయం ప్రజలంతా గ్రహించారని, జరగబోయే ఎన్నికల్లో వైసిపిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిట్టమూరు మండలంలోని ఆర్వపాలెంలో ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకే దిక్కు లేదని, కొత్తగా హామీలు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని రాష్ట్రం సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి అవసరం ఎంతైనా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావుకు కమలం గుర్తుపై, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ, కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్ర రెడ్డి, జనసేన నాయకులు క్రాంతి, అక్బర్, వేణు, పవన్, గోపాల్, రాము యుగంధర్ రెడ్డి, మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గాజుల శంకరరావుని పరామర్శించిన మండలి రాజేష్!



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శి ఇటీవల కొంత కాలంగా అనరోగ్యంతో పార్టీ కార్యక్రమలకు పాల్గొనలేకపోతున్నారు అని తెలిసి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ఆయన స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాజుల శంకరరావు మాట్లాడుతు.. అవనిగడ్డ అసెంబ్లీ మరియు మచిలీపట్నం లోక్ సభ జనసేన పార్టీకి కేటాయించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అందులో అవనిగడ్డ నియోజకవర్గం గాంధేయ వాది మండలి బుద్ధ ప్రసాద్ కి కేటాయించినందుకు పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటి వద్దనుంచే జనసేన అభ్యర్థుల గెలుపుకై తన వంతు కృషి చేస్తానని మాట ఇచ్చారు.. అలాగే అవనిగడ్డ పరిశీలీకులుగా వచ్చిన రాజేష్ గారికి శాలువాతో సత్కరించి మండలి బుద్ధ ప్రసాద్ గారి విజయానికి మీరు బాగా కష్టపడి పని చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పద్యాల వెంకట ప్రసాద్, సీనియర్ నాయకులు గుడివాడ శివరామ్, బోగది రత్తయ్య, ముమ్మరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు గ్రామంలో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రచారం



శతఘ్నిన్యూస్:రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, పేరూరు గ్రామంలో పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన గారితో రామగిరి మండల జనసేన కమిటీ సభ్యులు డిపి నారాయణ, పి నారాయణ, నాగలాపురం రవిచంద్ర టిడిపి, జనసేన ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఓటమి భయంతో ప్రలోభాలకు తెరలేపిన వైసీపీ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: ఐదేళ్ల పాలన కాలంలో రాష్ట్రం అన్న విధాలుగా అథోగతి పాలైందని, రాష్ట్రంలో సుస్థిర, సమర్ధవంతమైన పాలన రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెంటేల బాలాజి పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైసీపీ దోపిడీని అరికట్టి ఆ పార్టీని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి ఒక్కరి ఆవేశం, ఆక్రోశం, ఆవేదన ఓట్ల రూపంలో చూపాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పురోగమనం దిశగా సాగాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఈ దిశగా అన్ని వర్గాల ప్రజలు అడుగులు వేయాలని సూచించారు. అన్ని రంగాలను నాశనం చేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఈ ప్రభుత్వం కచ్చితంగా ఇంటికి వెళ్లబోతోందని, వచ్చేది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేవారు. వైసీపీ ప్రలోభాలపై అప్రమత్తంగా ఉండాలి.

రాష్ట్రంలో అధికారంలోకి రాలేమని తెలిసిపోవటంతో వైసీపీ ప్రలోభాలకు తెరతీసిందని బాలాజి ఆరోపించారు. జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర తర్వాత కూడా నియోజకవర్గాల్లోని పరిస్థితులు వైసీపీకి అనుకూలంగా లేవనే సంకేతాలు వెలువడటంతో ఇక చివరి అస్త్రంగా ప్రలోభాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు తాయిలాలు ఎరవేసిన వైసీపీ ప్రస్తుతం ఓటర్లకు నేరుగా బహుమతులు పంచేందుకు సిద్ధమైందన్నారు.. మరోవైపు కులాలు,మతాలు, ప్రాంతీయ విభేదాలు రెచ్చగెట్టి పబ్బం గడుపుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తుందన్నారు. మరోవైపు వైసీపీకి మద్దతు పలకలేదని, వైసీపీ ప్రచారానికి రావటం లేదని తాగునీటి సైతం అందకుండా చేస్తున్న దుర్మర్గ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. వైసీపీ ప్రలోభాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఒక్కసారి ప్రలోభాలకు గురైతే భావిష్యత్తు అంధకారంగా మారుతుందని, రానున్న ఐదేళ్ల పాటు రాష్ట్ర పరిస్థితి మరింతగా దిగజారే పరిస్థితి ఉంటుందన్నారు.

## అడ్డతీగల మండలంలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీల ఉమ్మడి ప్రచారం

శతఘ్ని న్యూస్: అడ్డతీగల మండలంలో రెండవ రోజు జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలు ఉమ్మడి అభ్యర్థులు గెలిపించమని కోరుతూ..ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మిరియాల శిరీష దేవి ఎన్నికల గుర్తు సైకిల్ అరకు పార్లమెంటరీ ఎంపీ శ్రీమతి కొత్తపల్లి గీత ఎన్నికల గుర్తు కమలం, అని ప్రజలకు వివరించడం జరిగింది. కొట్టంపాలు, లంగుపర్తి, కినపర్తి, గౌరీపేట, వీరభద్రపురం, కోనలోవ గ్రామాలలో మూడు పార్టీలు ఉమ్మడి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడ్డతీగల మండలం, జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, తెలుగుదేశం పార్టీ అడ్డతీగల మండల అధ్యక్షులు జర్త వెంకటరమణారెడ్డి, సీనియర్ నాయకులు బుర్లె హరిబాబు, అన్నం సత్తిబాబు, ఎడ్ల శీను, జుజ్జువరపు శ్రీనివాస్, కామను కృష్ణమూర్తి, ముర్రం కాశి బాబు, కంట్రోజు శ్రీనివాస్ రెడ్డి, కింతాడ నానిబాబు, రామకృష్ణ, బిజెపి పార్టీ అడ్డతీగల మండల అధ్యక్షులు ఆగూరి విశ్వరెడ్డి, జనసేన పార్టీ నాయకులు పొడుగు సాయి, చెదల అంజి మరియు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




మంగళవారం, 30 ఏప్రిల్ 2024

## వెంకటాపురం గ్రామంలో గాజుగ్లాస్ టీ క్యాంప్




శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: మోపిదేవి మండలం, వెంకటాపురం గ్రామంలో జన సంకల్ప యాత్ర టీం ఆధ్వర్యంలో "టీ క్యాంప్" మరియు "మజ్జిగ పంపిణి" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంను తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్, జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, తెలుగుదేశం మండల సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఈ "టీ క్యాంప్" కార్యక్రమంను సందర్శించిన బాలసౌరి గారి ముఖ్య అనుచరుడు, బుద్ధ ప్రసాద్ గారి విధేయుడు, పెదకళ్ళేపల్లి నాయకులు "తోట కృష్ణాంజనేయులు గారు 5000/-" స్వచ్ఛందంగా విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ టీడీపీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మన మండలంలో ఉన్న 13 గ్రామ పంచాయతీలల్లో ఈ టీ క్యాంప్ కార్యక్రమం మే 10వ తారీకు వరకు ప్రతి రోజు జరుగుతుంది.

## ఎన్నికల వేళ వైసీపీకి భారీ షాక్

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: ఎన్నికల వేళ వైసీపీకి భారీ షాక్. వైసీపీని వీడిన కీలక నాయకులు. జనసేనలో చేరిన వైసీపీ నాయకులు. మండలి బుద్ధప్రసాద్, మండలి రాజేష్ ఆధ్వర్యంలో చేరికలు. జనసేనలో చేరిన పెద్దప్రోలు ముఖ్య నాయకులు ఆకుల వెంకట్రామయ్య. అడిషనల్ పీపీగా, ఎంపీటీసీగా సేవ చేసిన వెంకట్రామయ్య. అద్దంకి నాంచారమ్మ దేవస్థానం చైర్మనుగా ఉన్నారు వెంకట్రామయ్య. జనసేనలో చేరిన వైసీపీ నేత, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు యడ్ల శ్రీనివాసరావు. ఘన స్వాగతం పలికిన టీడీపీ, బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్. జనసేనలో చేరిన వైసీపీ నాయకులు పెద్దిబోయిన వెంకటేశ్వరరావు, శ్రీపతి బాల సుబ్రహ్మణ్యం, చుండూరు హరితేజ, యన్నం వెంకటేశ్వరరావు (చంటి), యన్నం శ్రీనివాసరావు, ఆకుల విజయ్, యడ్ల మహేష్.




## నాదెండ్లని కలిసిన ఇమ్మడి కాశీనాథ్, పాకనాటి గౌతరాజ్



శతఘ్ని న్యూస్: తెనాలి: జనసేన పార్టీ తెనాలి కార్యాలయం నందు పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ని కలిసిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ పాకనాటి గౌతరాజ్.

## ఇంటింటికీ జనసేన – తెలుగుదేశం – బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం



శతఘ్ని న్యూస్: రాజానగరం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం నామవరం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి... మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్దించిన బత్తుల బలరామకృష్ణ గారి వియ్యంకులు ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులకు అన్యాయం చేశారు



శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు సమావేశంలో వైసిపి విడుదల చేసిన మేనిఫెస్టోలో పెన్షన్ పెంపు 3500 అని చెప్పారని కానీ అందులో దివ్యాంగుల ఊసే లేదని దివ్యాంగులకు జగన్మోహన్ రెడ్డి పూర్తిగా అన్యాయం చేశారని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు శీను ఓ ప్రకటనలో తెలియజేశారు. టిడిపి చంద్రబాబు గారు మేనిఫెస్టోలో వృద్ధులకు నాలుగు వేలు, వికలాంగుల 6000 వేలు రామని చెప్పారని మా సత్తా ఏంటో చూపిస్తావని దివ్యంగులహక్కుల పరిరక్షణసేవా అధ్యక్షులు వల్లభ శెట్టి శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో మొగలి కనుక లక్ష్మి, ఉమ్మడి రాజు, పబ్బిరెడ్డి అర్జున్ రావు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అడ్ హక్ కమిటీలో రెడ్డి బాలకృష్ణ నియామకం



శతఘ్ని న్యూస్: రాజాం: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, రాజాం నియోజకవర్గానికి రెడ్డి బాల మురళీ కృష్ణను అడ్ హాక్ కమిటీలో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బాల మురళీ కృష్ణ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు శ్రీ పిసిని చంద్రమోహన్ గారికి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ యు.పి. రాజు గారికి మరియు నాకు అండగా నిలిచిన నా జనసేన కుటుంబ సభ్యులందరికీ ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలియచేశారు.